
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

# 28. ఆధునిక తెలుగు కవిత్వంలో మహిళా స్పృహ

డా. నల్లపనేని విజయలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు
యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ మహిళా కళాశాల
చీరాల
సెల్: 9701667350

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" అని ప్రాచీనులు, "ఆకాశంలో సగం", "అన్నింటా సమానం" అని ఆధునికులు స్త్రీలను ఎంతగా ఊహా శిఖరారోహణం చేయించినా సమాజంలో స్త్రీలు కుటుంబ భారాన్ని, సమాజ గౌరవాన్ని తమ భుజస్కంధాల మీద మోసే నిశ్శబ్దపు పునాదిరాళ్ళు గానే మిగిలిపోయారని చెప్పక తప్పదు. వేల సంవత్సరాల నుండి పురుషాధిక్య సమాజం స్త్రీలు తమ కోసం తాము కాకుండా, తమ మనసుకు, కోరికలకు ఏ మాత్రం ప్రాధాన్యం ఇవ్వకుండా కుటుంబం కోసం, సమాజం కోసం మాత్రమే జీవించేలా తీర్చిదిద్దే ప్రయత్నం నిర్విఘ్నంగా నిర్వర్తించింది. దానికి చేదోడుగా సర్వారాధ్య గ్రంథాలైన పురాణేతిహాసాలు ఈ బాధ్యతను చక్కగా నిర్వహించాయి. కుటుంబం నిలిచి ఉండాలంటే స్త్రీ పురుషులిరువురూ సమానంగా కష్టపడాలి, సమానంగా నియమబద్ధులై ఉండాలి అనే సత్యాన్ని పక్కన పెట్టి, భర్త ఎటువంటివాడైనా భార్య ఆదరించాలని, భర్తకు దూరంగా ఉంటే అలంకారాలకు, రుచిగా ఉండే భోజనానికి సైతం దూరంగా ఉండాలని, వీధి వాకిలి తెలియకుండా ఉండాలని, పకపకా నవ్వకూడదని – ఇలా ఎన్నో నియమాలను స్త్రీల కోసం ప్రత్యేకంగా ఏర్పరిచాయి. పతివ్రతా ధర్మాలను బోధించాయి. స్త్రీలు కూడా తమ వ్యక్తిగత సంతోషాల కంటే కుటుంబ సుస్థిరతకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఆయా ధర్మాలను, నియమాలను సంతోషంగా ఆమోదించి అనుసరించారు. ఇటీవలి కాలంలో విద్యావంతులైన స్త్రీలు బాధ్యతల నిర్వహణకు సుముఖతను వ్యక్తం చేస్తూనే అసంగతమైన, అణచివేతకు గురిచేసే నియమాల పట్ల విముఖతను ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లాకు చెందిన ఆధునిక కవులు కవయిత్రులు స్త్రీలను ఎలా దర్శించారు? ఎలా గౌరవించారు? వారి సమస్యల పట్ల ఎలా స్పందించారు? అనే అంశాలు ఎంతో ఆసక్తికరం.

అభినవ తిక్కన, గాంధీ ఆస్థాన కవి, రాష్ట్ర కవిగా ప్రసిద్ధుడైన తుమ్మల సీతారామమూర్తి చౌదరి మహిళల పట్ల ఎంతో గౌరవాన్ని ప్రదర్శించారు.

> అతఁడు సార్వభౌముఁడగుఁగాక విద్వాంసుఁ
> డగును గాక యోద్ధ యగును గాక
> వెలఁది నెయ్యమునకు వెలియయ్యెనా వాని
> బ్రతుకు మోయరాని భారమగును (పెండ్లి – యుగ కవిత)

అని పురుషుడు ఎంతటివాడైనా భార్య స్నేహం, ఆత్మీయతలకు దూరమైతే అతడి బ్రతుకు భారమేనని ఆయన తేల్చి చెప్పారు.

"కన్న వారలకే కాదు కష్టి నున్న ప్రాణులకు వెల్లఁ దల్లిగా బరఁగు మగువ" అని కరుణ, దయ, మాతృ మమకారం స్త్రీలకు సహజ గుణాలని, ఆత్మబలం లేనివారు మాత్రమే సంయమనానికి, త్యాగానికి, అహింసా గుణానికి మారుపేరైన స్త్రీ మూర్తిని అబలగా అపహసిస్తారని తెలియజెప్పి స్త్రీల పట్ల సమాజంలో గల తేలిక భావాన్ని తొలగించడానికి ఆయన ప్రయత్నించారు.

> అచట నుంద్రు వేల్పు లెచట నారీసము
> దాయ మలరు నర్చనీయ మగుచు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

నాతి పరువు చెఱచు జాతి చుల్కన కదా
గోఁచికంటె గడ్డిపోఁచకంటె (మగువలు – యుగ కవిత)

అని సుద్దులు చెప్పారు. "వెలఁదులు తాల్మి వీడి కనువిచ్చినచో మగవారి బింకముల్ గెలుచునె?" అంటూ పురుషులకు మహిళల సహనాన్ని పరీక్షించవద్దని బోధించారు.

సుకుమారమైన పుష్పాల వేదనను అద్భుతంగా అక్షరీకరించి అందరినీ ఆకట్టుకొన్న కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి లోకనిందకు భయపడి మాతృ ప్రేమకు దూరమైన కుంతి వేదనను కూడా అంతే అద్భుతంగా ఆవిష్కరించారు. భర్త మాటను జవదాటలేక పదునాలుగేండ్లు ఒంటరి రాచరికారణ్యవాసం చేసిన ఊర్మిళను, తన శక్తితో క్లిష్ట పరిస్థితులను అధిగమించిన అనసూయను, పట్టుదలతో భర్త ప్రాణాలను తిరిగి తెచ్చుకొన్న సావిత్రిని సైతం ఆయన కావ్య వస్తువులుగా మలచుకొన్నారు. ఆయన ప్రత్యక్షంగా స్త్రీల కష్టాలను గురించి వ్యాఖ్యానించకపోయినా పరోక్షంగా సమాజంలో వారు ఎదుర్కొంటున్న విభిన్న పరిస్థితులను (పరీక్షలను) ఆయా ఖండికల ద్వారా కళ్ళకు కట్టారు.

వివాహం కాకుండా తల్లి అయిన మహిళ పరిస్థితి ఎలా ఉంటుందో 'కుంతీ కుమారి' ఖండిక వివరిస్తుంది. "కన్న తండ్రి 'ఛీ ఛీ' యనకుండునే? పరిహసింపరె బంధువు? లాత్మ గౌరవశ్రీ యిక దక్కునే? జనులు చేతులు చూపరె?" అన్న కుంతి వేదన అటువంటి మహిళలు సమాజం దృష్టిలో ఎంత హీనంగా చూడబడతారో తెలియజెపుతుంది.

ప్రాణ విభుని మాటను తలదాల్చి దుఃఖారణ్యంలో ఒంటరిగా మిగిలిపోయి విషాదార్ణవాన్ని ఈదిన ఊర్మిళను సైతం "నంగనాచి గహనాలకు కాంతుని గెంటి యింటిలో కులుకుచు కూరుచున్న"దని మాటల ఈటెలతో గాయాలు చేయక వదలని సమాజపు తీరు 'ఊర్మిళా కుమారి' లో కనిపిస్తుంది.

స్త్రీలు ఏ విధంగా నడుచుకొన్నప్పటికీ వారి ఆ నడతకు, నిర్ణయాలకు కారణమైన పురుషులను వదిలి వారినే నిందించడం. పురుషులకు ఎటువంటి బాధ్యతను, అపఖ్యాతిని ఇవ్వకపోవడం గమనించినపుడు సమాజం తీరులో పురుషాధిక్య భావజాలం స్పష్టంగా కనిపిస్తుంది. సున్నిత హృదయులైన పాపయ్య శాస్త్రి దానిని ప్రత్యక్షంగా ఖండించే ప్రయత్నం చేయలేదు. అయితే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న మహిళలు వాటిని తమ సహనంతో, నిర్ణయాధికార శక్తితో, తెలివితేటలతో అధిగమించిన తీరును ఆయన ఆయా ఖండికలలో అంతర్లీనంగా వ్యక్తీకరించారు.

నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల గుఱ్ఱం జాషువా తన ఖండ కావ్యాలలో చోటొసగిన స్త్రీమూర్తులను గమనిస్తే ధీర గుణ సమేతలైన స్త్రీల పట్ల ఆయనకు ఎంత గౌరవమో అర్థమౌతుంది. అన్న శంభాజీని చంపిన శత్రువులపై ప్రతీకారం తీర్చుకొనేలా కుమారుని ఉత్తేజితుని చేసిన వీరమాత జిజాబాయి, యుద్ధరంగం నుండి పారిపోయి వచ్చిన భర్తకు వాడి మాటల చురకత్తులతో పిరికితనపు చెర నుండి విముక్తి కల్పించి తిరిగి కదన రంగానికి వెళ్ళేలా చేయడమే కాక, వీర మరణం పొందిన భర్తతో సహగమనం చేసిన వీర దానమ, రోదసిని జయించిన 'వీర కుమారి' వాలంటీనా ఆయన కావ్య వస్తువులయ్యారు.

దాదాపుగా భారతీయ కుటుంబ వ్యవస్థలో స్త్రీలు ఎదుర్కొన్న అన్ని కష్టాలనూ ఆయన 'వంచిత' ఖండ కావ్యంలో స్పృశించారు. పుక్కిటి పురాణ గాథల సాయంతో అత్త మామలకు ఎదురు చెప్పకుండా ఉండడమే కోడలితనమని, భర్త మరణిస్తే సకల అలంకారాలకూ, సంతోషాలకూ దూరమై చీకటిలో జీవించడమే ఇల్లాలితనమని బోధించే పురుషస్వామ్య భావజాలాన్ని ఖండించారు. అందాల బొమ్మగా పొగుడుతూ వంటింటి కొరముట్టుగా చూసే మోసగాళ్ళను నమ్మి పూజించే అమాయకపు మహిళల దుస్థితికి కన్నీరు పెట్టారు. స్త్రీలను పుట్టు బానిసలను చేసిన సంస్కృతిని తెగనాడారు.

పసుపు రాయుచున్న ముసుగు బెట్టుచునున్న
నూరు పల్కలేని మంద భాగ్య

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR:7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

ఖంద పంచకమున కలికంబునకు లేదు
తలపవేల భావ దాసురాల! (వంచిత)

భర్త మరణించినపుడు ముత్తయిదువుగా అలంకరించి, అదే ఆమె జీవితంలో అన్ని అలంకారాలకు, సంతోషాలకు తుది అని ప్రకటిస్తూ ఆ అలంకారాన్ని చెరిపి, అనాటి నుండి అన్ని శుభకార్యాలకు ఆమెను వెలి వేసి ముసుగు వేసి మూలన కూర్చోబెట్టే ఆచారం ఐదు ఖండాల్లో ఎక్కడా లేదని తెలిపారు. అటువంటి దురాచారాలకు తలొగ్గక ఖండించాలని, భావ దాస్యాన్ని విడనాడాలని సూచించారు.

స్త్రీలు పురుషుల కంటే ఏ విషయంలోనూ తక్కువ కారని, వారి లోని నైపుణ్యాలు గొడ్డుపోయేలా విద్యకు దూరం చేసి ఇంటికే పరిమితం చేయడంలో పురుషుల కుయుక్తులు దాగి ఉన్నాయని స్పష్టంగా ప్రకటించారాయన.

నీ కడుపున జన్మించుచు
నీ కమ్మని పాలు ద్రావి నెగడిన మగవా
దే కారణమున ఘనుడని
యూకొట్టితి పతని వంచనోక్తి స్ఫురణల్ (ప్రబోధము)

ఈ విధంగా స్త్రీలను జాగృతం చేయడమే కాకుండా "గుద్దల్ దొడ్డ నగల్ ధరించుకొని షోకుల్ జేసి మోదింతువా బిడ్డా! యెంతటి వెఱ్ఱి దానవు కళా విశ్వంబు వీక్షింపుమీ!" అని అల్పసంతోష కారకాలైన బాహ్యాడంబరాల పట్ల మోహాన్ని విడిచిపెట్టి అనంతాత్మానందకారకమైన కళా ప్రపంచాన్ని ఆస్వాదించమని ప్రబోధించారు.

తరువాతి తరం కవులు పురాణ పాత్రలనో, చారిత్రక వ్యక్తులనో కావ్య వస్తువులను చేసుకోవడం మాని తమ చుట్టూ ఉన్న సమాజంలోని సామాన్య స్త్రీలు అనుభవిస్తున్న కష్టాలకు ప్రతిస్పందనను ప్రత్యక్షంగా ప్రకటించారు.

స్త్రీలు భూ దేవతలు
సూర్య చంద్రులు రెండు స్తనాలైన వాళ్ళు

అంటూ దయకు, ప్రేమకు, సేవకు మారు రూపాలైన అమృత హృదయులు స్త్రీలని, సూర్యుని శక్తి స్వరూపం, చంద్రుని ఆహ్లాద స్వరూపం తమలో నిక్షిప్తం చేసుకొన్న భూదేవతలు వారని స్త్రీల పట్ల అమిత గౌరవాన్ని ప్రకటించిన పాపినేని శివశంకర్ వారికి ఎదురవుతున్న కష్టాల పట్ల స్పందించారు.

భర్త మరణించగానే వైధవ్యాన్ని నెత్తిన రుద్ది, అన్ని సంతోషాలకూ దూరం చేసి, అపశకునంగా అవమానిస్తూ, సమాజం ఎంత నిర్దయగా చేయని నేరానికి స్త్రీలకు శిక్షను విధిస్తుందో, ఎంత కక్షగట్టి వారు భయం భయంగా తమ జీవితాలను కుంచింపజేసుకొంటూ బతుకీడ్చేలా కట్టడి చేస్తుందో 'బొట్టుతో పాటు' కవితలో వివరించిన ఆయన ఆ కరకుదనాన్ని ప్రశ్నించారు.

ఒక దీపం ఆరినందుకు ఇంకో దీపాన్ని ఆర్పటమేమిటి
ఒక వ్యక్తితో మరో వ్యక్తిత్వం అంతరించటమేమిటి
బొట్టు ఉంటానికి లేకపోటానికి మధ్య
జీవితం సంగతేమిటి (బొట్టుతో పాటు – ఒక ఖడ్గం ఒక పుష్పం)

అని సమాజాన్ని నిలదీశారు. అంతటితో ఆగకుండా "ఎవరో ఒకరు ఆ రెండు కనుబొమల మధ్య ప్రేమగా ఒక బొట్టు దిద్దితే బాగుండును" అని రావలసిన మార్పునూ సూచించారు.

విద్యా గంధానికి దూరమై అలమటించిన స్థితి నుండి తరుణులు బయటపడి కొత్త రెక్కలను తొడుక్కొని సరికొత్త ఆశలతో కళాశాలలకు వెళితే ప్రేమ పేరుతో ఎదురవుతున్న ఆటవిక దాడులను ఆయన ఖండించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

వాడొక ప్రేమలేఖ ఖడ్గంతో రాయదల్చుకున్నాడు
రెండువేల సంవత్సరాల అనాగరికత సాక్షిగా
అది ఆమె గొంతు మీద లిఖించబడింది
ప్రేమించు లేదా మరణించు అనే కొత్త నినాదం
మనుషుల అడవిలో మార్మోగింది
సమాజం నుదుటి మీద నెత్తురు బొట్టు వెలిసింది (ఖడ్గ లేఖ – ఒక ఖడ్గం ఒక పుష్పం)

వాస్తవ సంఘటన ఆధారంగా వ్రాయబడ్డ ఈ కవితలో విద్యావంతులై వ్యక్తిత్వాన్ని సంతరించుకొని తమవైన ఇష్టాయిష్టాలను ప్రకటించే స్త్రీలను సమాజం ఏ విధంగా వెంటాడి వేధించి వధిస్తుందో చక్కగా గోచరమౌతుంది.

కలల అలల తుంపరలు
హృదయపు పెనంపై
చుయ్యిమంటూనే ఉంటాయి
రోకటి బంద కింద
పచ్చడి పచ్చడవుతూనే వుంటాయి (గృహలక్ష్మి – ఓల్గా)

అయినా "ఇంటికి దీపం ఇల్లాలే", "గృహిణీ గృహ ముచ్యతే" వంటి సూక్తుల్లో తమ అస్తిత్వాన్ని వెదుక్కొంటూ, "అలుగ్గడ్డల పీతి బట్టల పరిమళంలో పునీతమవుతున్నా" అనుభూతికి రాని మాతృత్వపు మాధుర్యాన్ని అన్వేషిస్తూ, తమ వేదనను వ్యక్తీకరించే సాహసం చేయలేక పురుషస్వామ్య భావదాసులుగా తొంభై శాతం మహిళలు మిగిలిపోయిన దశలో వారి పక్షాన గళమెత్తి వారి మనోభావాలను ప్రకటించి ప్రశంసలను, విమర్శలను సమానంగా చవిచూసిన కవయిత్రి ఓల్గా.

స్త్రీలు తమ సమస్యల గురించి మాట్లాడడం ప్రారంభిస్తే, వాటి గురించి పోరాడడానికి ప్రయత్నిస్తే పురుషుల స్పందన ఎలా ఉంటుందో ఓల్గా "ఔను మేం గయ్యాళులమే" కవితలో కళ్ళకు కట్టారు.

మీదైన పోరులో వినయంగా మీ వెనుక నిలబడితే
మేం వీర వనితలం, సహనమూర్తులం, శాంతి స్వరూపులం
ఆ పోరు మీ కంటే ఎక్కువగా మాదని తెలిసి
మీ వెనక కాక సరసన నిలబడతామని అంటే
ఆ పోరాటంతో పాటు యిళ్ళల్లో మీ మీద
మీ అభిజాత్యం మీద మీ అహంకారం మీద
యుద్ధం ప్రకటిస్తే అప్పుడు మేం గయ్యాళులం

"పిపీలికాల మూగబాధ వినగలిగిన మీ సున్నిత శ్రవణేంద్రియాలు వినగలిగితే" స్త్రీల ఆర్తిని, ఆక్రోశాన్ని, ఆవేదనని వినండి అంటూ విజ్ఞప్తి చేశారు.

ఉందో లేదో తెలియని నరకం నుండి కాపాడతాడనే నమ్మకంతో మగ పిల్లవాడే కావాలని కోరుకొనే సమాజంలో ఆడపిల్ల పుట్టుక నుండే అయిష్టాన్ని మోస్తుందని, అయినా కుటుంబసభ్యుల మధ్య బంధాలను నిలిపే వంతెనలు కూతుళ్ళేనని అంటారు చిల్లర భవానీదేవి.

కూతుళ్ళని కోరికోరి ఎవ్వరూ కనరు
కొడుకు పుడతాడనే భ్రమలోంచి
అనుకోకుండా పుడుతుంటారు (కూతురు ఒక సేతువు – నది అంచున నడుస్తూ)

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

తమ స్వేచ్ఛను, తమవైన కలలను వదులుకొని బాధ్యతలకు బందీలుగా వారు ఎంతకాలం బ్రతకగలరని ప్రశ్నిస్తారు.

అమ్మ...నాన్న...అన్నదమ్ముల మధ్య
దూరాలను మూసేస్తూ..
తమని తాము లోతైన బంధాల్లో పాతేసుకుంటూ
స్వేచ్ఛా స్వప్నాల్ని బాధ్యతల గుంజలకి కట్టేసుకుంటూ
వంతెనలు ఎన్నాళ్ళని నిలబడతాయి (కూతురు ఒక సేతువు - నది అంచున నడుస్తూ)

మదిలో కదిలే భావాలకు అక్షర రూపం ఇచ్చే అవకాశం లేకుండా ఆడవాళ్ళలోని సృజనాత్మకతకు వంటిళ్ళు ఎలా సమాధి కడతాయో 'వంటింటి కవిత' లో ఆవిడ వివరించారు.

పూరీలు చేసేటప్పుడు
రెండు చేతుల మధ్య నలిగిపోయి
కలం పట్టుకోలేని నా అశక్తతకు
మొహం చాటుచేసినవీ...
కూరలు తరిగేటప్పుడూ
పూలమాల గుచ్చేటప్పుడూ
ఉప్పుకారాల ఘాటు వాసనల్లో
ఊహల్లో కూడా మిగలక మాయమైనవీ... (వంటింటి కవిత - నది అంచున నడుస్తూ)

ఆడవాళ్ళు సంపాదనా శక్తి వల్ల నిర్ణయాధికారాన్ని పొందగలరని అందరూ భావిస్తూ ఉంటారు కానీ నిజంగా అలా జరగడం లేదని, అతి తక్కువమంది ఆడవారు మాత్రమే తమ సంపాదనను స్వతంత్రించి ఖర్చు చేయగలుగుతున్నారని, వారు డబ్బు సంపాదించే యంత్రాలు గానే మిగిలిపోతున్నారని 'ఎ.టీ.ఎం కార్డ్ ' అనే కవితలో వివరించిన రావి రంగారావు స్త్రీల కష్టాల పట్ల సహానుభూతిని ప్రదర్శించారు.

నా కన్నా రోడ్డుమీద/ అడుక్కొనే బిచ్చగాళ్ళు నయం/ వాళ్ళు సంపాదించుకున్నది/సమయోచితంగా ఉపయోగించుకుంటారు.../ నా కన్నా నా కొడుకే నయం/ ఆదరగొట్టో బెదరగొట్టో కావాలనుకొన్న/ ఐస్ క్రీముకు డబ్బులు కొట్టేయగలడు/ నా కన్నా/ మా ఇంటి పనిమనిషి నయం/ అద్భాస్పుగా/ యాభయ్యో వందో పట్టేయగలదు.../ ఈ దేశంలో ఆడది/ డబ్బు సంపాదించే యంత్రం కావాలి కాని/ డబ్బు ఖర్చు పెట్టే మనిషి కాకూడదు.... (ఎ.టీ.ఎం కార్డ్ - సూర్యుడిని నెత్తికెత్తుకొని...)

స్త్రీ జీవిత భ్రమణాన్ని 'తివాచీ' కవితలో కళ్ళకు కడతారు వాణీ రంగారావు. పుట్టింటిని తనదిగా భావించే వెర్రితనం, భర్త నీడలో జీవన సాఫల్యాన్ని వెతుక్కోవాలనే వ్యర్థ ప్రయత్నం, అద్దాల నాదే కానీ గద్దాల నాదు తన వారు కాని బిడ్డల వల్ల స్వల్ప కాలానికే పరిమితమయ్యే మాతృత్వపు మాధుర్యం – వీటి మధ్య జీవితపు ఏ దశలోనూ తన కోసం తానుగా బ్రతకలేక ప్రేమ రాహిత్యంలో, భావ శూన్యతలో మగ్గిపోయి జీవచ్ఛవంగా, వంచితగా మిగిలే స్త్రీ జీవితాన్ని ఈ కవిత ప్రతిబింబిస్తుంది.

ప్రపంచీకరణలో భాగంగా మన దేశంలో ప్రవేశించి మహిళలను మార్కెట్ వస్తువులుగా మారుస్తున్న అందాల పోటీల పట్ల నిరసన, వాటి పట్ల ఆసక్తిని పెంచుకొంటున్న మహిళలకు అవి ఏ విధంగానూ అస్తిత్వ ప్రకటనకు సాధనాలు కావనే సూచనలు బంధ్ల మాధవరావు రచించిన 'ముళ్ళ కిరీటం' కవితలో వ్యక్తమౌతాయి. ఆత్మ విశ్వాసం, మేధా నైపుణ్యం, సంస్కార భాషణాలు వ్యక్తిని సిసలైన సౌందర్య సింహాసనాన్ని అధిరోహింపజేసే విలువలు. శరీరపు కొలతలు, అవయవ ప్రదర్శనలు,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

తెచ్చి పెట్టుకొన్న భావ ప్రకటనలు, చిలుక పలుకులు కావు. కాకూడదు అనే గ్రహింపు మహిళలకు కలిగించాలనే ప్రయత్నం ఈ కవితలో కనిపిస్తుంది.

తండ్రి తరువాత తండ్రై విద్యా బుద్ధులు నేర్పవలసిన గురువులు కీచకులుగా మారి ఆడ పిల్లలపై  అత్యాచారాలకు తెగబడుతున్న తీరును ఆయన ఖండించారు.

జీవన దృశ్యాల్ని సహజాతి సహజంగా ఆవిష్కరించాల్సిన చోట
శరీరావయవాల పైకి
కబంధ హస్తాల నీదలు విస్తరిస్తున్నాయి

(బృహస్పతుల ఖడ్గాలింగనాలలో – చెమట చిత్తడి నేల)

భార్యగా, తల్లిగా, చెల్లిగా, బిడ్డగా స్త్రీమూర్తి అందించే సేవలు వెల కట్టలేనివి. ఆ సేవల విలువను, వారి నిస్వార్థ ప్రేమను ఆధునిక కవులు చక్కగా గుర్తించారు. అందుకే "మగవాళ్ళ తలలపై ఎప్పటికీ వీడని చలచల్లని గొడుగులు" అని స్త్రీలని వర్ణిస్తారు పాపినేని శివశంకర్. ఇక భార్యనే తన లోకం చేసుకొన్న దేవిప్రియ ఆమెను తన జీవన విద్యుత్ కేంద్రమని, తన ధాతీ మీద దాలు అని, తన చేతిలోని కరవాలమని వర్ణించడం ద్వారా తన జీవితానికి వెలుగు, తన రక్షణ కవచం, తన ఆయుధం భార్యేనని చెపుతారు. భార్య దూరమైనపుడు

పరాధార చరమాంక చలనంలో ఈదులాడుతూ
హఠాత్తుగా ఏదో ఒక ఘనీభూతసరస్సులో
నిశ్చేష్టంగా నిలువునా చిక్కుకుపోయినట్టు...
నడిచివచ్చిన దారులతో పాటు
నడవవలసిన దారులు కూడా
అన్నీ మూసుకుపోయినట్టు (ఇంకొ..క..ప్పు..డు)

అంటూ తాను కూరుకుపోయిన నిస్సహాయ స్థితిని వివరిస్తారు.

నీడ నేలమీద పడకుండా
ఎండలో నడవడం యెలా?
రెండు శ్వాసల్లో
ఒకటి లేకుండా బతకడం యెలా? (నువ్వు లేని తొలి పెళ్ళి రోజు : ఇం..కొ..ప్పుడు)

అని వాపోతారు.

భార్య అలిగి పుట్టింటికి వెళితే శరీరంలోను, మనసులోనూ కమ్ముకునే చీకటిని, ఇంట్లో చోటు చేసుకొనే అస్తవ్యస్తతని

దేహద్వీపం నిండా చీకటి సంచారం
కళ్ళ నిండా కళ తప్పిన నక్షత్రాలు
నిర్దాక్షిణ్యంగా కెరటాల దాడి (ఒక అకారణ యుద్ధం – మనిషి జాడ)

అంటూ వర్ణించిన ఎమ్వీ రామిరెడ్డి ఆమె తిరిగి రాగానే జీవితం ఎలా అద్భుతంగా మారిపోతుందో  వివరిస్తారు. ఆదరణ లభించినా లభించకపోయినా, అలుపు సొలుపు లేకుండా, సెలవులు కోరకుండా, చేసిన పనులే చేస్తూ, ఏ మాత్రం నూతనత్వానికి తావు లేని యాంత్రిక జీవనాన్ని గడిపే స్త్రీమూర్తులకు విశ్రాంతి లభించేది నిద్రా సమయంలోనేనని, కనీసం ఆ సమయాన్నైనా ఎటువంటి అవాంతరం లేకుండా వారు ఆస్వాదించేలా చూడాలని అంటారు కె.శివారెడ్డి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

మళ్ళా రేపటి అనూత్న అత్యతి సాధారణ నిర్జీవ యాంత్రిక జీవనాన్ని
ఎదుర్కొనే శక్తినీ, సారాన్నీ, ఓర్పునూ నిశ్శబ్దంగా
తన నుంచే తను స్వీకరిస్తున్న ఆమెను
ఆ స్వేచ్ఛా సమాధి నుంచి, రోజూ పొందే ఆ అప్రయత్న గాఢసౌఖ్యం నుంచి
ఎలా కదలించను, కలతించను (ఆమె ఎవరైతే మాత్రం – జైత్రయాత్ర)

ఈ వ్యాసంలో ప్రస్తావించబడిన కవితల్లో కవులు/కవయిత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాల్లో స్త్రీల పరంగా సమాజపు ధోరణిలో చోటు చేసుకొంటున్న క్రమ పరిణామం దృశ్యమానమవుతుంది. తొలి దశలో స్త్రీలలోని సహనాన్ని, త్యాగ గుణాన్ని, తెగువను పొగుడుతూ వారికి తగిన గౌరవాన్నివ్వాలనే భావం వ్యక్తమయింది. ఆ తరువాత క్రమంగా స్త్రీలను విద్యాగంధానికి దూరం చేసి వంటింటికే పరిమితం చేయడం వెనుక గల పురుషస్వామ్య వ్యవస్థ పద ఘట్టనలను గుర్తించి దాని నుండి బయటపడేలా వారిని జాగృతం చేయడం కనిపిస్తుంది.

తరువాతి దశలో స్త్రీలు విద్యావంతులైన తరువాత, సమాజంలో ఎంతో కొంత మార్పు వచ్చిందనుకొన్న తరువాత కూడా వారు ఎటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో, వారిలోని సృజనాత్మకతకు, వారి స్వేచ్ఛాయుత భావ వ్యక్తీకరణకు ఎన్ని ఆటంకాలున్నాయో కవులు/కవయిత్రులు చక్కగా వ్యక్తీకరించారు. భార్యను తమ నీడగా కాక ప్రాణ శ్వాసగా గుర్తించి గౌరవించడం, ఆమె శ్రమను గుర్తించడం ఈ దశలోని కవుల కవితల్లో కనిపిస్తుంది.